# సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



**నడిగూడెం, సెప్టెంబర్ 16 (ఆంధ్రప్రభ) :** సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకొని వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని త్రిపురవరం ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న అన్నారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించారు. ఒకరికి జ్వరం ఉండగా చికిత్స చేశారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది.వసతిగృహం, చుట్టుపక్కల ఇళ్లలోపైరిత్రం స్ప్రేచేయించడం జరిగింది. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శారద, కేజియా,నడిగూడెం పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి, ఎ యన్ ఎం లు సుజాత, రాధ, ఆశా కార్యకర్తలు లక్ష్మీ,సైదమ్మ సునీత, శ్రీలక్ష్మి, బీసీ హాస్టల్ వార్డెన్ లతీమున్, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనురాగ్‌లో ఎన్ఎన్ఎస్ ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరం



అనురాగ్‌లో విద్యార్థులతో డాక్టర్ శ్రీకాంత్, దేవేందర్

**అనంతగిరి,సెప్టెంబర్ 16,ఆంధ్రప్రభ :** మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కంటి వైద్య శివరాన్ని మంగళవారం నిర్వహించారు.ఖమ్మం శరత్ మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాల డాక్టర్ శ్రీకాంత్,దేవేందర్ పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా చూపు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వయసుకు తగిన విధంగా కంటి విషయంలో మంచి పోషక విలువలున్న పదార్థాలను సేవించాలన్నారు.ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ వైద్య శిబిరాన్ని సుమారుగా 380 మంది విద్యార్థిని,విద్యార్థులు సిబ్బంది సద్వినియోగం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సాంకేతిక సహాయకులు విక్రమ్,వెన్నెల,ప్రశాంత్,పాషా,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ.సురేష్ కుమార్,యాజమాన్య ప్రతినిధులు కె.జైపాల్ రెడ్డి,కే.పాండురంగ ప్రసాద్,భూపతి రావు,వివిధ విభాగాల అధిపతులు,బోధన,బోదనేతర సిబ్బందులు,విద్యార్థిని,విద్యార్థులు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ పరిధిలోకి చేరనున్న తాడువాయి శివాలయం



పురాతన శివాలయం(ఫైల్)

**మునగాల సెప్టెంబర్ 16 ఆంధ్రప్రభ:** మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో శీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ పరిధిలోకి చేర్చాలని గ్రామస్తులు దేవాదాయ శాఖ అధికారులకు విన్నవిస్తూ సోమవారం ఎన్రోల్మెంట్ రిజిస్ట్రేషన్ చేశారు.శాతావహన కాలం నాటి తాడ్వాయి శీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం శిధిల వస్తలోఉన్నందున,దేవాలయాన్ని పునర్నిర్మాణం చేపట్టెందుకు గ్రామస్తులంతా ఐక్యమై ఇటీవల సమావేశం నిర్వహించి నూతన దేవాలయ పునర్ నిర్మాణ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు, తమ దేవాలయాన్ని నూతనంగా పునర్నిర్మానం చేసుకునేందుకు నిధుల విడుదల కోరుతూ దేవాదాయ శాఖ నుండి త్వరగా ఆదేశాలు ఇవ్వవలసిందిగా వారు ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖకు విన్నవించినట్లు గ్రామానికి చెందిన దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామస్తుల అభ్యర్థన మేరకు త్వరలో దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ మరియు ధర్మాదాయ శాఖలో చేర్చి క్షేత్రస్థాయిలో గ్రామంలోని దేవాలయాన్ని పరిశీలించేందుకు దేవాదాయ శాఖ అధికారులు రానున్నట్లు సమాచారం,

# ఆరోగ్యమైన మహిళ... శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ సరిత

**మునగాల, సెప్టెంబర్ 16 ఆంధ్రప్రభ:** సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించే ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు ప్రతి ఒకరు కృషి చేయాలని, మహిళలకు వైద్య ఆరోగ్య సేవలు అందించడం, ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆరోగ్య సేవలు సులభంగా అందజేయడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అని స్థానిక తహసిల్దార్ సరిత అన్నారు, మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన మహిళ, శక్తివంతమైన కుటుంబం కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం అయ్యేటట్లుగా చూడటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు, మునగాల, రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు రవీందర్, వినయ్ కుమార్ మాట్లాడుతూ ఈఎన్టి నేత్ర పరీక్షలు రక్తపోటు రక్తంలో చక్కెర మరియు దంత పరీక్షలు నోటి రొమ్ము గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ పరీక్షలు గర్భిణీ లకు పరీక్షలు రక్తహీనత పరీక్షలు తెలియ మానవ సేవలు టీబి పరీక్ష సికిల్ సెల్ ఎనీమియా వ్యాధులకు ప్రత్యేక నిపుణులతో సంప్రదింపులు జరిపి చికిత్స చేయబడతాయని, ఆరోగ్య సేవలు సులభంగా అందేలా చేయటం జరుగుతుందని తెలిపారు,మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రజలు అందరూ భాగస్వామ్యం కావాలని ఆరోగ్య సేవలు అర్హులైన వారందరూ వినియోగించుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బి భాస్కర్రాజు, అంగన్వాడీ సూపర్వైజర్లు సరిత, శ్రీలత హెల్త్ అసిస్టెంట్ సురేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలి: డీఐఓ



**నడిగూడెం, సెప్టెంబర్ 16 (ఆంధ్రప్రభ) :** నిత్యం చదువులతో ఒత్తిడికి గురికాకుండా విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించడం పాటు మానసిక ఉల్లాసం కలిగించేందుకు ఇంటర్ బోర్డు జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు క్రీడా పరికరాలను మంజూరు చేసిందని డిఐఓ భాను నాయక్ పేర్కొన్నారు మంగళవారం నడిగూడెం కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నూతనంగా కొనుగోలు చేసిన క్రీడా పరికరాలను కళాశాల ప్రిన్సిపల్ కు అందజేశారు. ప్రతిరోజు సాయంత్రం ఒక గంట విద్యార్థులకు క్రీడల కోసం కేటాయించాలన్నారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు అధ్యాపకులు చొరవ తీసుకోవాలని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో ఈ ఏడాది ఇంటర్ ఉత్తీర్ణత శాతం 70గా నిర్ణయించినందున ప్రతి అధ్యాపకుడు నిర్ణయించిన లక్ష్యాన్ని సాధించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలి అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డి విజయ నాయక్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళి



సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు తరలివెళ్తున్న నాయకులు, కార్యకర్తలు

**అనంతగిరి,సెప్టెంబర్ 16 ఆంధ్రప్రభ:** తెలం గాణ విమోచన దినోత్సవం వారోత్స వాలలో భాగంగా మంగళవారం అనంత గిరి మండలంలోని గ్రామాలలో సిపిఐ పార్టీ జెండాను ఎగురవేశారు.మండల కేంద్రం, శాంతినగర్ గ్రామంలో సిపిఐ పార్టీ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు బద్ధం కృష్ణా రెడ్డి పార్టీ జెండాను ఎగరవేసి మాట్లా డారు.1947 లో భారత దేశానికి స్వాతం త్రం వచ్చినా కూడా హైదరాబాద్ సంస్థానం మాత్రం నిజం సర్కారు చేతుల్లో బందీ అయి ఉందని,హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడానికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమే ఏకైక మార్గమని కమ్యూనిస్టులు పోరాటాలు సాగించారన్నారు.వారి ఆశయ సాధనకై కృషి చేస్తామన్నారు.అనంతరం కోదాడ పట్టణంలోని మేళచెరువు కాశీనాథ్ ఫంక్షన్ హాల్ లో సిపిఐ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి,మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలోమండల కార్యదర్శి రవి,వివిధ గ్రామ శాఖల కార్యదర్శులు, గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు.

# యూటీఎఫ్ సభ్యత్వాలు నమోదు

**మునగాల, సెప్టెంబర్16, ఆంధ్రప్ర** రాష్ట్రంలోఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి అనునిత్యం కృషి చేసే టిఎస్ యుటిఎఫ్ సంఘంలో ఉపాధ్యాయులు సభ్యులుగా చేరాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ అన్నారు, మంగ ళవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాల, మండల పరిధిలోని కొక్కిరేణి జెడ్పిహెచ్ఎస్, ఎంపీపీ ఎస్ పాఠశాల, మునగాల, గణపవరం, బరాకత్ గూడెం, ముకుందాపురం, ఆకుపాముల, నారాయణ గూడెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల నందు మండలశాఖ ఆధ్వర్యంలో టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఈ సభ్యత్వ సేకరణ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిపాండురంగాచారి, మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు విక్రమ్ రెడ్డి, హుస్సేన్, తొగరు ప్రవీణు, లక్ష్మణా చారి, రామకృష్ణ నాయక్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం..మహాదానం..



**కోదాడ అర్బన్, సెప్టెంబర్ 16 (ఆంధ్రప్రభ) :** కోదాడ లోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో వేంచేసి యున్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి సన్నిధిలో 163 వ మంగళవారం అన్నప్రసాద వితరణ సుమారు 340 మంది భక్తులకు దాతలు సుంకరి నర్సయ్యా భారతలక్ష్మి కురువెల్ల. వెంకటేశ్వరరావు చంద్రకళ నెలవారీ చందాదారులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు జూకూరి.అంజయ్యా హనుమంతరావు,వి.కృష్ణమూర్తి సెక్రటరీ తిరుపతయ్యా నరేష్ బ్యాటరీచారి, ఉమా మహేశ్వరరావు, పెద్ది.శేషు,ఆకుల. పుల్లారావు, నాగుబండి .ఇందిరా బిఎల్ఎన్.రెడ్డి బి.సత్యం మట్టయ్యా బాలగురుప్రసాద్ ప్రసన్న ప్రవీణ్ వి.రామారావు డాక్టర్ శ్రీకాంత్,భరాడి.రాము, నర్రా. శ్రీను, వీ.రాంప్రసాద్, బుస్సా.అనిల్, పవన్,రంగా. ప్రకాష్ చీదెళ్ళ.సతీష్ శిరీష హనుమంతరావు లక్ష్మారెడ్డి ఆలయ అర్చకులు విశాల్ మిశ్రా వెంకటకృష్ణ పాల్గొన్నారు.

# సాయుధ పోరాట యోధులకు ఘన నివాళి



**చిలుకూరు, సెప్టెంబర్ 16 (ఆంధ్రప్రభ) :** మండల కేంద్రంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయుధ పోరాట యోధులు దొడ్డా నర్సయ్యా విగ్రహా నికి, దొడ్డా నారాయణరావు ప్రతిమకు పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి సాహెబ్ అలీ, పార్టీ నాయకులు చేపూరి కొండలు, చిలువేరు అంజనేయులు, పిల్లుట్ల కనకయ్యా. రెమిడాల రాజ, కాంపాటి వెంకటయ్యా, అనంతుల రాము,దొడ్డ నాగేశ్వరరావు, మాదారపు లక్ష్మయ్యా, చంద్రయ్యా బలబోయిన రవి రాంబాబు, ముక్క లక్ష్మినారాయణ, కోటేష్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 26-09-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942517248 | బొల్ల ఎస్ కుమార్ |
| 2 | జూబ్లీహిల్స్ | 103942517244 | బొల్ల ఎస్ కుమార్ |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్